కలెక్టరేట్‌లో విద్యాశాఖ సమీక్షలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

పేద విద్యార్థులకు మెరుగైన విద్య

- టెన్త్ ఫలితాల్లో జిల్లాను అగ్రభాగాన నిలపాలి
- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

జనగామ, జూన్ 21 (నమస్తే తెలంగాణ) : పేద విద్యార్థులకు మెరుగైన విద్యనందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉందని, ఇందుకు అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టిసారించాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్‌హాల్‌లో కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, డీఈవో రాముతో కలిసి అమ్మ ఆదర్శ పాఠశాలల్లో అభివృద్ధి పనుల పురోగతి, వసతులు, గుణాత్మక విద్యపై స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ స్థాయిలో మండల ప్రత్యేక, నోడల్, ఇంజినీరింగ్ అధికారులు, పాఠశాలల హెడ్మాస్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కడియం మాట్లాడుతూ పదో తరగతి ఫలితాల్లో జనగామ జిల్లాను రాష్ట్రంలోనే అగ్రభాగాన నిలపాలన్నారు. ఇందుకోసం ఉపాధ్యాయులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి పాఠశాలను ఎంఎస్‌వోలు సందర్శించి, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా గుర్తించిన అభివృద్ధి పనుల పురోగతిపై పరిశీలించాలని సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పెంచేలా పనిచేయాలన్నారు. స్కూళ్లలో వంద శాతం తాగునీటి సరఫరాతోపాటు త్రీ ఫేస్ విద్యుత్ అందించాలన్నారు. ప్రతి పాఠశాల ఆవరణలో పచ్చదనాన్ని పెంపొందించాలని, వర్షాకాలం నేపథ్యంలో వసతి గృహాల్లో తాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. ఫస్ట్ ఎయిడ్ కిట్లు, మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. సబ్జెక్టుల వారీగా విద్యార్థులకు స్లిప్‌టెస్ట్‌లు నిర్వహించాలని, ఏటా విద్యార్థులకు సాంస్కృతిక, సాహిత్యపరమైన కార్యకలాపాలు జరపాలని కోరారు. మండలాల వారీగా ఒక్కో పాఠశాల చొప్పున ఏడు బడులను ఎంపిక చేసి, ఉత్తమ పాఠశాల పురస్కారాలను అందజేస్తామని, మొదటి, ద్వితీయ, తృతీయ అవార్డుల వారీగా మొదటి పురస్కారం కింద రూ.25లక్షలు అందజేస్తామని తెలిపారు. కడియం ఫౌండేషన్ ద్వారా ఉత్తమ హెడ్మాస్టర్లను ఎంపిక చేసి, రూ.50వేల నగదు పురస్కారాలను అందిస్తామని, మండలానికి ఒక్కో పాఠశాలలో ఇద్దరు చొప్పున 14 మందిని ఎంపిక చేసి, రూ.50వేలు నగదు బహుమతిని ప్రోత్సాహకాల కింద అందజేస్తామని తెలిపారు. 100 మంది అధికారులు, హెడ్మాస్టర్లకు సొంత ఖర్చుతో ట్యాబ్‌లు అందిస్తానని వెల్లడించారు.

పేదలకు ఇళ్ల స్థలాలివ్వాలి

గోపాల్‌నగర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

బచ్చన్నపేట, జూన్ 21 : మండల కేంద్రంలోని గోపాల్‌నగర్‌లో సర్వే నంబర్ 174 ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసిన పేదలకు ఇళ్ల స్థలాల పట్టాలివ్వాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గోపాల్‌నగర్‌లో గుడిసెలు వేసిన ప్రాంతానికి మల్లుస్వరాజ్యం నగర్‌గా నామకరణం చేశారు. ఈ సందర్భంగా నర్సిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసిన పేదలకు న్యాయం చేయాలని కోరారు. సొంత స్థలం, ఇల్లు లేని వారికే ప్రాధాన్యమివ్వాలన్నారు. పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి, రెవెన్యూ మంత్రి శ్రీనివాస్‌రెడ్డికి విన్నవిస్తామని, ఈ విషయంలో కలెక్టర్ సానుకూలంగా ఉండాలన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, నాయకులు బూడిద గోపి, చుంచు విజేందర్, బెల్లంకొండ వెంకటేశ్, పర్వతం నర్సింహులు, అశోక్, శోభ, కావ్య పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ

క్రీడా దుస్తులు అందిస్తున్న యాదయ్య

నర్మెట, జూన్ 21 : మండలంలోని హన్మంతాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఎంఎస్ స్ఫూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు, హైకోర్టు అడ్వకేట్ చింతల యాదయ్య శుక్రవారం క్రీడా దుస్తులను అందించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు చింతల యాదయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. హెచ్‌ఎం కే రవీందర్‌రెడ్డి, ఫౌండేషన్ సభ్యులు ఇట్టబోయిన రాజు, పండుగ రమేశ్ పాల్గొన్నారు.

సీపీఎం నేత సోమయ్య మృతి

పాలకుర్తి, జూన్ 21: మండలంలోని మంచిప్పులకు చెందిన సీపీఎం నాయకుడు కాసర్ల సోమయ్య(75) అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందారు. సమాచారం తెలుసుకున్న పార్టీ మండల కార్యదర్శి మాచర్ల సారయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. నిరుపేదల కోసం సోమయ్య నిర్వహించిన పోరాటాలను గుర్తుచేశారు. సోమసత్యం, మోత్కుపల్లి బిక్షపతి, బాణాల నందు, గోగుల సోమనర్సయ్య, కాకర్ల పద్మ, రేణుక, ప్రవీణ్, ఐలయ్య, యాకన్న పాల్గొన్నారు.

'నీట్ విద్యార్థులతో కేంద్రం చెలగాటం'

దేవరుప్పుల, జూన్ 21: నీట్ పరీక్ష రాసిన విద్యార్థులతో కేంద్ర ప్రభుత్వం చెలగాటమాడుతున్నదని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసగోని సుమ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సుమ డిమాండ్ చేశారు. పరీక్షలు నిర్వహించలేని ఎన్టీఏ సంస్థను రద్దు చేయాలన్నారు. లేకుంటే ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామన్నారు.

పెయింటర్స్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక

పెయింటర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

దేవరుప్పుల, జూన్ 21: భవన నిర్మాణ కార్మికసంఘం అనుబంధ పెయింటర్స్ అసోసియేషన్ ఎన్నికలు శుక్రవారం మండల కేంద్రంలో జరిగాయి. అధ్యక్షుడిగా దేవరుప్పులకు చెందిన ఉప్పుల సందీప్, ఉపాధ్యక్షుడిగా కామారెడ్డిగూడేనికి చెందిన చింత కొండయ్య, ప్రధాన కార్యదర్శిగా ధర్మాపురానికి చెందిన జాటోత్ నరేశ్, పెదమడూరుకు చెందిన మునిగె మల్లేశ్, కోశాధికారిగా రామరాజుపల్లికి చెందిన దూడల సోమయ్య, ప్రచార కార్యదర్శిగా పెదమడూరుకు చెందిన ఇక్కుర్తి సురేశ్, సలహాదారులుగా దేవరుప్పులకు చెందిన జోగు సుదర్శన్, పెదమడూరుకు చెందిన ఇక్కుర్తి రాజు, ధర్మాపురానికి చెందిన అజ్మీరా రవి, దేవరుప్పులకు చెందిన బర్ల మధు, అంబటి వెంకన్నను ఎన్నుకున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

బచ్చన్నపేటలో నివాళులర్పిస్తున్న నాయకులు

దేవరుప్పులలో జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎంపీపీ సావిత్రి

పాలకుర్తిలో జయశంకర్ సార్ చిత్రపటానికి పూల మాల వేస్తున్న బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నవీన్

ఉద్యమ గురువుకు ఘన నివాళి

స్టేషన్‌ఘన్‌పూర్‌లో నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య

- ఆచార్య జయశంకర్ సార్ పోరాటాన్ని గుర్తు చేసిన నేతలు
- జిల్లావ్యాప్తంగా బీఆర్‌ఎస్ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల శ్రద్ధాంజలి

ఉద్యమ గురువు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంతోపాటు మండలాల్లో ఘనంగా నివాళులర్పించారు. బీఆర్‌ఎస్ శ్రేణులతోపాటు వివిధ పార్టీలు, సంఘాలు, ప్రజాప్రతినిధులు, అధికారులు శ్రద్ధాంజలి ఘటించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తుదివరకూ పోరాడిన సార్ త్యాగాలను గుర్తుచేశారు.

– నమస్తే తెలంగాణ, నెట్‌వర్క్

స్టేషన్‌ఘన్‌పూర్, జూన్ 21 : స్థానిక బీఆర్‌ఎస్ కార్యాలయంలో జయశంకర్ సార్ చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మాచర్ల గణేశ్, కుడా మాజీ డైరెక్టర్ ఆకుల కుమార్, మాజీ సర్పంచ్ తాటికొండ సురేశ్ కుమార్, నాయకులు రాజన్ బాబు, మారెపల్లి ప్రసాద్, గుండె మల్లేశ్, రంజిత్, కనకం రమేశ్, ఆకారపు అశోక్, హీరాసింగ్ పాల్గొన్నారు.

బచ్చన్నపేటలో...

బచ్చన్నపేట: మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి కర్రె నరేశ్ నేతృత్వంలో జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీ పీసీసీ కిసాన్‌సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాసపేట రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గిద్దెల రమేశ్, ఓబీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు చెరుకూరి శ్రీనివాస్, మల్లారెడ్డి, జంగిటి నరేశ్, బందారం క్రాంతికుమార్, గంగరబోయిన మహేందర్, కనకయ్య, యాదవరెడ్డి, జిల్లా సందీప్, జంగిటి సిద్ధులు, గుర్రపు బాలరాజు, కంటెం కరుణాకర్ పాల్గొన్నారు.

దేవరుప్పలలో...

దేవరుప్పుల : మండల పరిషత్ కార్యాలయంలో జయశంకర్ సార్ చిత్రపటానికి ఎంపీపీ బస్వ సావిత్రి పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో జయశంకర్ సార్ పోరాటాన్ని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కొల్లూరు సోమయ్య, బీఆర్‌ఎస్ మండల మాజీ అధ్యక్షుడు బస్వ మల్లేశ్, ప్రధాన కార్యదర్శి చింత సోమయ్య, మాజీ సర్పంచ్ పులిగిల్ల సుధాకర్, పెదమడూరు ఎంపీటీసీ పానుగంటి గిరి, ఎంపీవో సురేశ్‌కుమార్, ఏపీఎం శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ ఎరుకల మల్లేశ్, రవి, యాదగిరి పాల్గొన్నారు.

పాలకుర్తిలో...

పాలకుర్తి : మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు ఎండీ మదార్, బీఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షుడు పాము శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కడుదుల కరుణాకర్‌రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గుగ్గిళ్ల యాకయ్య, తాడెం రవి, కమ్మగాని పరమేశ్వర్‌గౌడ్ , నక్క నాగయ్య, పొన్నం యాకయ్య, గాదెపాక శ్రీనివాస్, గర్వందుల మల్లేశంగౌడ్, లకావత్ నాగరాజు, దిండిగాల వెంకన్న పాల్గొన్నారు. విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో యాకస్వామి, గాంధారి సంతోష్, మంద ఎల్లయ్య, పిట్టల సోమన్న పాల్గొన్నారు.

కడియం శ్రీహరి, కావ్యను కలిసిన నాయీబ్రాహ్మణులు

కావ్య, శ్రీహరిని సన్మానిస్తున్న నాయీబ్రాహ్మణులు

స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 21 : ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ ఎంపీ కడియం కావ్యను మండల కేంద్రానికి చెందిన నాయీబ్రాహ్మణులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కాంగ్రెస్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జి కొలిపాక సతీశ్ ఆధ్వర్యంలో వారిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొలిపాక వేణు, సతీశ్, ఐలయ్య, శంకర్, రాజయ్య, రమేశ్, రాము, రంజిత్, వెంకటేశ్, నవీణ్ తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీకి నిధులు మంజూరు చేయాలి

చిల్పూరు: మండలంలోని రాజవరం కస్తూర్బాగాంధీ విద్యాలయానికి నిధులు మంజూరు చేయాలని ఎంపీటీసీ మారెపల్లి లలితాదేవీ శ్యామ్‌కుమార్‌రెడ్డి వరంగల్ ఎంపీ కడియం కావ్యకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం హనుమకొండలో కావ్యను ఆయన మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు. దీనికి కావ్య సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నల్ల ఎల్లయ్య, ఎడ్ల యాదగిరి, ఎడ్ల శ్రీనివాస్, నల్ల రాజయ్య, లింగయ్య పాల్గొన్నారు.

జీపీల రికార్డులను అప్‌డేట్ చేయాలి

బచ్చన్నపేట, జూన్ 21 : మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో మిషన్ భగీరథ రికార్డులను అప్‌డేట్ చేయాలని మిషన్‌భగీరథ ఈఈ శ్రీనివాస్ సూచించారు. శుక్రవారం మండలంలోని కొడవటూరు గ్రామ పంచాయతీలో రికార్డులను ఆయన పరిశీలించారు. ప్రతి గ్రామంలో ప్రజలకు తాగునీరు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని శ్రీనివాస్ సూచించారు. మంచి నీటి ట్యాంకులను క్లోరినేషన్ చేయించాలని, నిర్ణీత సమయంలో వాటర్ టెస్టింగ్‌కు పంపించాలన్నారు. పైపులైన్ లీకేజీలుంటే వెంటనే మరమ్మతు చేయాలన్నారు. ప్రజల నుంచి విజ్ఞప్తులు తీసుకుంటే గ్రీవెన్స్ రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బృంగి రూపాచైతన్య పాల్గొన్నారు.

'మిషన్ భగీరథ' సర్వేను పూర్తి చేయాలి

ఆలింపూర్‌లో పరిశీలిస్తున్న రఘురామకృష్ణ

బచ్చన్నపేట, జూన్ 21 : 'మిషన్ భగీరథ' సర్వేను మండలంలోని అన్ని గ్రామాల్లో పూర్తి చేయాలని ఎంపీడీవో రఘురామకృష్ణ గ్రామ కార్యదర్శులను ఆదేశించారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో ఆయన సర్వేను పరిశీలించారు. ఆలింపూర్‌లో రఘురామకృష్ణ మాట్లాడుతూ ఏ ఒక్క ఇల్లు మిస్ కావద్దన్నారు. పంచాయతీ కార్యదర్శులు అనిల్‌రాజ్, రాజశేఖర్, భరత్‌కుమార్, మోకు కవిత, కిరణ్‌కుమార్, దేవీప్రసాద్, భాను, సౌజన్య, ప్రశాంత్‌ఆచార్యా, రాధాకృష్ణ, మధు, ఉపేందర్, కరుణాకర్, చక్రధర్, ప్రశాంత్, సతీశ్‌రెడ్డి, చారి, వెంకట్, కారోబార్లు మురళి, ప్రభాకర్, శ్రీనివాస్, రాజు, అశోక్, బాబుగౌడ్, లలిత, శ్యామల, సురేశ్, శ్రీనివాస్, అన్వర్ పాల్గొన్నారు.

అక్రమ పట్టాలపై విచారణ జరపాలి

చిల్పూరు, జూన్ 21 : మండలంలోని శ్రీపతిపల్లికి చెందిన సీలింగ్ భూముల అక్రమ పట్టాలపై విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని పలువురు రైతులు అధికారులను కోరారు. ఈ మేరకు శుక్రవారం స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవో డీఎస్ వెంకన్నకు వారు వినతిపత్రాన్ని అందించారు. రైతులు చేరాల పోషయ్య, నీల సాయవ్వ, నీల కనకవ్వకు 1990లో నాటి రాష్ట్ర ప్రభుత్వం సర్వే నంబర్లు 63, 69లో ఎకరం చొప్పున భూమిని పంపిణీ చేసి పట్టాలు ఇచ్చిందన్నారు. వీరితోపాటు మరో 40 మందికి ఎకరం చొప్పున ఇచ్చారని గుర్తుచేశారు. కొందరు రైతులు ఉపాధి కోసం వేరే ప్రాంతాలకు వెళ్లగా తప్పుడు పత్రాలు సృష్టించి వీరి భూమిని కబ్జాదారులు విక్రయించారని తెలిపారు. మాలోత్ రాజు, పోలబోయిన నరేశ్, రంగు రమేశ్, మోతె మహేశ్, మోతె ఉపేందర్, పల్లపు కనకయ్య, మోతె రజినీకాంత్, టేకులపల్లి కొమురయ్య పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి రాజయ్య పరామర్శ

చిల్పూరు, జూన్ 21 : మండల కేంద్రంలోని దళితకాలనీకి చెందిన రాజారాపు యాదమ్మ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. నాయకులు నలిమెల కుమారస్వామి, రజిత, కల్లకోళ్ల రజినీకుమార్, వెంకటస్వామి, యాదగిరి, గోవిందు ప్రవీణ్ పాల్గొన్నారు.

25న ఏఐఎస్‌బీ వార్షికోత్సవాలు

స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 21 : అఖిల భారత విద్యార్థి బ్లాక్ (ఏఐఎస్‌బీ)74వ వార్షికోత్సవాలను ఈ నెల 25న నిర్వహిస్తున్నట్లు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ ఎం రోహిత్ తెలిపారు. శుక్రవారం మండలంలోని శివునిపల్లిలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1951లో పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయ సాధన కోసం కులమతాలు, ప్రాంతాలకు అతీతంగా సోషలిజం స్థాపనకు సంఘం ఏర్పడిందన్నారు. కార్యక్రమంలో శ్రీమాన్, హర్షవర్ధన్, రాజు, రణధీర్, రవి, సాయి పాల్గొన్నారు.

మట్టి గణపతులతో పర్యావరణ పరిరక్షణ

స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 21 : పర్యావరణాన్ని పరిరక్షించేందుకు మట్టి గణపతులను వినియోగించాలని పర్యావరణ పరిరక్షణకు పోరాడుతున్న కొలిపాక సతీశ్ పిలుపునిచ్చారు. రసాయనాలతో గణపతి విగ్రహాలను తయారు చేయడం వల్ల చెరువులు, రిజర్వాయర్లు కలుషితమై జలచరాలు మృత్యువాత పడుతున్నాయని తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌ను నివారించాలని కోరుతూ హనుమకొండ నుంచి హైదరాబాద్ వరకు చేపట్టిన సతీశ్ పాదయాత్ర శుక్రవారం మండల కేంద్రానికి చేరుకుంది. ఆయన మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ నిషేధిత చట్టం తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో కొలిపాక వేణు, కొలిపాక రవి, నీల రవి, రంజిత్, శంకర్ పాల్గొన్నారు.

జ్యోతి వెలిగిస్తున్న సీడీపీవో ఫ్లోరెన్స్

అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణా తరగతులు

స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 21 : జాతీయ విద్యావిధానంపై నాలుగు మండలాలకు చెందిన అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు ఐసీడీఎస్ సీడీపీవో ఫ్లోరెన్స్ తెలిపారు. తొలిరోజు శుక్రవారం శిబిరానికి హాజరైన 70 మంది అంగన్‌వాడీ టీచర్లకు పలు అంశాలపై వివరించారు. పూర్వ ప్రాథమిక విద్య, పాఠ్య ప్రణాళిక–2024 ప్రకారం పిల్లల మానసిక అభివృద్ధికి తోడ్పడే అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్స్, ఐసీడీఎస్ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

టాటా ఏస్‌ను ఢీకొన్న లారీ

పాలకుర్తి, జూన్ 21: టాటా ఏస్ వాహనాన్ని లారీ ఢీకొన్న ఘటన మండల కేంద్రంలో శుక్రవారం చోటు చేసుకొంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో టాటా ఏస్ బొలెరో వాహనాన్ని ఎదురుగా వస్తున్న లారీ ఢీకొనడంతో బోల్తా పడింది. అందులోని ఎరువుల బస్తాలు, సరుకులు రోడ్డుపై చెల్లాచెదురుగా పడ్డాయి. ఎవరికీ ప్రమాదం జరగలేదని స్థానికులు తెలిపారు.

సంతోషిమాత ఆలయంలో పూజలు

పూజలు చేస్తున్న అర్చకుడు

జనగామ, జూన్ 21 (నమస్తే తెలంగాణ) : జిల్లా కేంద్రంలోని సంతోషిమాత ఆలయంలో శుక్రవారం మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. శ్రీవిష్ణు సహస్ర నామ పారాయణాన్ని పురోహితులు పారునంది శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి తీర్థ, ప్రసాదాలు స్వీకరించి మొక్కులు చెల్లించారు.

సోమేశ్వరాలయంలో నాద నైవేద్యం

సంగీత కచేరి నిర్వహిస్తున్న శ్రీనివాస్‌యాదవ్

పాలకుర్తి, జూన్ 21: ప్రపంచ సంగీత దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమేశ్వరాలయ ఆవరణలో సంగీత కళారత్న యరగొల్ల శ్రీనివాస్‌యాదవ్ నేతృత్వంలో స్వామివారికి నాద నైవేద్యం నిర్వహించారు. శ్రీవాణి మ్యూజిక్ అకాడమీ, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో భక్తి సంకీర్తనలు ఆలపించారు. కళాకారులు చల్ల వసంత, మోహన్, శంకర్‌రాజు, దేవస్థాన ఈవో భాగం లక్ష్మీప్రసన్న, ఎస్సై సాయి ప్రసన్నకుమార్‌గౌడ్, అర్చకుడు దేవగిరి లక్ష్మన్న, సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, డీవీఆర్ శర్మ, దేవగిరి అనిల్‌కుమార్, ముంజ రాములు, డాక్టర్ రాపోలు సత్యనారాయణ, చెరుకు రాములు పాల్గొన్నారు.

బచ్చన్నపేటలో యోగా చేస్తున్న స్థానికులు

పాలకుర్తిలో యోగా చేస్తున్న స్థానికులు

నర్మెటలో...

ఘనంగా యోగా దినోత్సవం



కేజీబీవీలో యోగా నిర్వహిస్తున్న విద్యార్థులు

బచ్చన్నపేట, జూన్ 21 : యోగాతో మానసిక ప్రశాంతత, శక్తి వస్తుందని పలువురు పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో అచల యోగ ఫౌండేషన్, సీఎస్‌సీ డిజిటల్ సేవా సంస్థ, కేజీబీవీ, వీఎస్సార్‌నగర్ సీఎస్‌సీ నిర్వాహకులు కోనేటి వాణిశ్రీ నేతృత్వంలో యోగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్ గీత, మాజీ సర్పంచ్ కోనేటి స్వామి, రవి, సత్యనారాయణ, షాదుల్లా, జీవిత, అక్షిత, పూలమ్మ, స్వప్న, కనకవ్వ, అనసూర్య, సరిత, హాజీరా, శైలజ, శ్రీనివాస్, మల్యాల అనురాధ, ఏఎన్‌ఎం శిరీష, స్పందన, ప్రభాకర్ పాల్గొన్నారు.

జనగామ రూరల్‌లో...

జనగామ రూరల్ : జనగామ మండలం యశ్వంతాపూర్‌లోని క్రీస్తుజ్యోతి ఇంజినీరింగ్ కళాశాలలో ఈషా ఫౌండేషన్ ప్రతినిధులు జ్యోతి, శ్రీప్రియ, అనిల్, జలజతో పాటు 500 మంది విద్యార్థులు యోగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ యోగా శారీరకంగా దృఢత్వం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో కళాశాల కరెస్పాండెంట్ ఫాదర్ విజయపాల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ చంద్రశేఖర్‌రెడ్డి, అధ్యాపకులు బీరెడ్డి స్వప్న, ఆనంద్‌రెడ్డి, కాసాల సంతోష్‌కుమార్, నాగరాజు, సంతోష్‌యాదవ్ పాల్గొన్నారు.

తరిగొప్పులలో...

తరిగొప్పుల : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు రామచందర్ ఆధ్వర్యంలో యోగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో భాగమైన యోగా ప్రాధాన్యాతను వివరించారు. ప్రతి రోజు కనీసం అరగంట పాటు యోగా చేస్తే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బానోత్ రవీందర్ పాల్గొన్నారు.

నర్మెటలో...

నర్మెట : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణంలో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. బీజేపీ మండల అధ్యక్షుడు ధరావత్ రాజునాయక్ ఆధ్వర్యంలో యోగాసనాలు వేశారు. యోగాతో శారీరకంగా, మానసికంగా బాగుంటామని పలువురు తెలిపారు.

పాలకుర్తిలో...

పాలకుర్తి : మండల కేంద్రంలో పెండ్లి రాజు ఆధ్వర్యంలో యోగా నిర్వహించారు. రాజు మాట్లాడుతూ యోగాతో మానసిక ప్రశాంతతతోపాటు ఆరోగ్యం బాగుంటుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు దుంపల సంపత్, చిలుకమారి సోమేశ్వర్, దొంగరి మహేందర్, కమ్మగాని శ్రీకాంత్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి పెనుగొండ సోమేశ్వర్, మారం రవి, కడుదల నిరంజన్‌రెడ్డి, పబ్బ సంతోష్, ఈర్ల రాజు పాల్గొన్నారు.

చిల్పూరులో...

చిల్పూరు : మండలంలోని పల్లగుట్ట, నష్కల్, చిల్పూరు, చిన్నపెండ్యాల, రాజవరం, మల్కాపూర్ పాఠశాలల్లో, గ్రామపంచాయతీల్లో యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రతి రోజు ఉదయం యోగా చేయడం ద్వారా ఆరోగ్యం బాగుంటుందన్నారు. పీఈటీ రేణుక, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

యశ్వంతాపూర్ క్రీస్తుజ్యోతి ఇంజినీరింగ్ కళాశాలలో యోగాలో విద్యార్థులు

తరిగొప్పుల పాఠశాలలో విద్యార్థుల యోగా

యోగాతో మానసిక ప్రశాంతత

జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి రవీంద్రశర్మ

జనగామ, జూన్ 21 (నమస్తే తెలంగాణ) : యోగాతో మానసిక ప్రశాంతతోపాటు ఆరోగ్యం బాగుంటుందని జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి రవీంద్రశర్మ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని బతుకమ్మకుంట మైదానంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరి జీవనంలో యోగా భాగం కావాలని, దీంతో మానసిక ఒత్తిడిని జయించే శక్తి లభిస్తుందన్నారు. గాలి తీసుకొని వదులడం వల్ల రక్తం శుద్ధిపడి గుండెకు సంబంధించిన వ్యాధులు దరిచేరవన్నారు. ఈ సందర్భంగా జడ్జిలు, న్యాయవాదులు, కోర్టు సిబ్బందికి సూర్య నమస్కారాలు, ఆసనాలను చేసి చూపించారు. సిద్ధ సమాధి శిక్షకురాలు ఆవుల ఇందిర చక్రాసనం, వజ్రాసనం, తారాసనం, పచ్చి ముత్తాసం చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి విక్రం, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సుచరిత, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కుమారి, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చంద్ర ఋషి, శ్రీనివాస్‌రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ భిక్షపతి, రవీంద్ర పాల్గొన్నారు.

ఆసనాలు వేస్తున్న జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి రవీంద్రశర్మ

జనగామ బతుకమ్మకుంటలో యోగాసనాల్లో విద్యార్థులు, స్థానికులు

మట్టి తరలించిన వారిపై చర్యలు తీసుకోవాలి

నర్మెట, జూన్ 21 : మండలంలోని అమ్మాపురం తుర్కవారి కుంట మత్తడి ముందు, వెనుక భాగంలో ఓ వ్యక్తి అక్రమంగా మట్టి తరలించాడని పలువురు రైతులు ఆరోపించారు. ఈ విషయమై శుక్రవారం తహసీల్దార్ మహిపాల్‌రెడ్డికి వారు ఫిర్యాదు చేశారు. మండల కేంద్రానికి చెందిన ఓ వ్యక్తి జేసీబీతో అక్రమంగా కుంటలోని మట్టి తీసి తన సొంత స్థలానికి తరలించాడని రైతులు తెలిపారు. మట్టి తరలించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై తహసీల్దార్‌ను వివరణ కోరగా రైతుల ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టాలని ఆర్‌ఐ సాయిబాబాను ఆదేశించినట్లు తెలిపారు. రైతులు సంజీవరెడ్డి, దయాకర్‌రెడ్డి, పాపిరెడ్డి, ఉపేందర్ పాల్గొన్నారు.